


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com



మిగిలింది వారమే!

- కరీంనగర్‌లో పార్టీ విధేయునికే 'హస్తం' టిక్కెట్ ఇచ్చే ఛాన్స్!
- 'పురుమల్ల' అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ శ్రేణుల విముఖత
- సిరిసిల్ల అభ్యర్థిపై ఇంకా నాన్చుడు ధోరణియే..
- మద్దతుదారులకు టిక్కెట్ కోసం బండి, ఈటల గట్టి ప్రయత్నాలు
- తొలిరోజు ఏడు స్థానాల్లో స్వతంత్రుల నామినేషన్లు

అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్లు మొదలవగా.. గడువు మరో ఏడు రోజులు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని పలు స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. అందులోనూ కీలకస్థానాలుగా ఉన్న కరీంనగర్, సిరిసిల్లలో కాంగ్రెస్ ఫైటర్‌ను ఇంకా తేల్చకపోగా... వేములవాడ, హుస్నాబాద్ స్థానాలను తమ మద్దతుదారులకు ఇప్పించేందుకు ఆ పార్టీ కీలక నేతలు ఈటల, బండి సంజయ్ గట్టిపట్టుబడుతున్నారు. పెద్దపల్లిలో ఇద్దరు నాయకులు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడంతో ఆ పార్టీ టిక్కెట్ ఖరారుపై ఇంకా ప్రతిష్టంభనే నెలకొంది. ఇక నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన తొలిరోజు శుక్రవారం ఏడు స్థానాల్లో స్వతంత్రులు నామినేషన్లు వేయగా.. ఇంకా ఐదు స్థానాల్లో బోణీకాలేదు.

- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా 2 లో...

ఉన్నత విద్యావంతుడు, ఆర్ఎఫ్‌సీఎల్ ఇంజినీర్‌గా, ఇంజినీరింగ్ ఉద్యోగ సంఘాలతో పాటు అనేక ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం వహించిన అనుభవం అతడిది. మాజీ ఎమ్మెల్యేగా, ఆర్టీసీ మాజీ చైర్మన్‌గా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వ పాలకవర్గ బాధ్యతలను నిర్వర్తించిన వ్యక్తి ఆయన. అభివద్ధే తన తపన అని, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని చెబుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమారపు సత్యనారాయణతో నవతెలంగాణ ముచ్చటించింది.

- నవతెలంగాణ, కోల్‌సిటీ, గోదావరిఖని



నా హయాంలోనే అభివృద్ధి

పనిచేసే నాయకుడికే పట్టం కట్టాలి

ఎమ్మెల్యే అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

మిగతా 7లో...

అభివృద్ధిని చూసి ఓటేయండి

- రైతులందరికీ లక్ష రుణమాఫీ చేస్తాం..
- ధరణి తొలగిస్తే రైతుబంధు రాదు
- మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలు అమలు చేశాం
- సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

కోరుట్ల ప్రజా ఆశీర్వద సభలో సీఎం కేసీఆర్

2లో...



పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

3లో...

- రాజకీయ పార్టీలు, మీడియా, ప్రజలు సహకరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



సమస్యలకు నిలయం.. జిల్లా గ్రంథాలయం



- పురాతన భవనంలో అరకొర వసతులు
- వేదిస్తున్న సిబ్బంది కొరత
- అందుబాటులో లేని పోటీ పరీక్షల పుస్తకాలు

3లో...

నివేశన స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలి


రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. హక్కులు కల్పించలేని బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వమిచ్చిన నివేశనస్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని సీపీఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు పోరాటాలు చేసిన తర్వాత ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన మంత్రి కేటీఆర్ స్వయంగా రిజిస్ట్రేషన్ హక్కులు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా అమలు చేయలేదన్నారు. బివైనగర్, సుందరయ్యనగర్, తారకరామానగర్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్, పద్మనగర్ లాంటి ప్రాంతాల్లో సుమారు 5000 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారుకానీ వాటికి రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించకపోవడంతో వారి అవసరాల కోసం బ్యాంకుల్లో కానీ ఇతర ఎక్కడ కూడా ఆర్థిక సహాయం అందడం లేదని వాపోయారు.

చిరు సంచి దశలో వరి వంగడాలతో రైతులకు లాభాలు



పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన చెరకు రవీందర్‌రెడ్డి రైతు పొలంలో సాగు చేసిన వరి వంగడాన్ని శుక్రవారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రూపొందించిన చిరుసంచి దశలో ఉన్న వరి వంగడాలను (దొడ్డు గింజ రకాలైన జె.జి.ఎల్.-28639, డబ్ల్యు.జి.ఎల్. 1537, ఆర్.ఎన్.ఆర్.-28361, సన్న గింజ రకమైన ఆర్.ఎన్.ఆర్.-31479) పరిశీలించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన అధిక దిగుబడినిచ్చే నూతన వరి వంగడాలను రైతులు ప్రోత్సహించాలని, తద్వారా రైతులు మంచి ఫలితాలు పొందాలని రైతులకు సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సతీష్ చంద్ర, పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీనివాస్, సైంటిస్ట్ డాక్టర్ గొన్యనాయక్, కునారం వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్ సిద్ది, కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాజేంద్ర ప్రసాద్, ఏఈఓ లత్రాశ్రీ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి తెలుగు తమ్ముళ్లు..

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్..


తెలుగు తమ్ముళ్లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆది శ్రీనివాస్..

నవతెలంగాణ - వేములవాడ : టీడీపీ వేములవాడ ఇంచార్జి పులి రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉపేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్,రాష్ట్ర యువత నాయకుడు వలి మహమ్మద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కిషన్,ప్రవీణ్ గౌడ్,రమేష్, నాంపల్లికి చెందిన సింగల్ విండో డైరెక్టర్లు కళ శ్రీనివాస్, జడల రవి,200 మంది యువకులు శుక్రవారం వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పాటు పడాలని,కాంగ్రెస్ పార్టీతోనే యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని,మార్పు యువతతోనే మన వేములవాడ నియోజకవర్గం నుండే మొదలు కావాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అధికార పార్టీ వారు డబ్బు సంచులతో వస్తారని ఎన్నికలు అయిపోగానే మళ్లీ పట్నం పోతారని ఎద్దేవా చేశారు. కాని జనం మధ్య ఉండే నాయకున్ని ఎన్నుకొని అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు. ముంపు గ్రామాల సమస్యలు ఇంకా అలానే ఉన్నాయన్నారు.. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నెరవేర్చకపోగా, నాంపల్లి పళ్ళగుట్ట భూములు గుంజుకున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మిగిలింది వారమే..!

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్లు మొదలవగా.. గడువు మరో ఏడు రోజులుమాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని పలు స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. అందులోనూ కీలకస్థానాలుగా ఉన్న కరీంనగర్, సిరిసిల్లలో కాంగ్రెస్ ఫైటర్‌ను ఇంకా తేల్చకపోగా... వేములవాడ, హుస్నాబాద్ స్థానాలను తమ మద్దతుదారులకు ఇప్పించేందుకు ఆ పార్టీ కీలక నేతలు ఈటల, బండి సంజయ్ గట్టిపట్టుబడుతున్నారు. పెద్దపల్లిలో ఇద్దరు నాయకులు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడంతో ఆ పార్టీ టిక్కెట్ ఖరారుపై ఇంకా ప్రతిష్టంభనే నెలకొంది. ఇక నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన తొలిరోజు శుక్రవారం ఏడు స్థానాల్లో స్వతంత్రులు నామినేషన్లు వేయగా.. ఇంకా ఐదు స్థానాల్లో బోణీకాలేదు.

కరీంనగర్ 'హస్తం' టిక్కెట్ పార్టీ విధేయునికేనన్న సంకేతాలు

కరీంనగర్ కాంగ్రెస్ టిక్కెట్ మొదట్నుంచీ ఎవరికి దక్కుతుందోనని రసవత్తరంగామారింది. గతం నుంచీ పోటీ చేసి ఓడిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కరీంనగర్ స్థానాన్ని విడిచి హుస్నాబాద్‌కు పయనం కావడంతో ఇక్కడ ఆశావహుల పోటీ అనివార్యమైంది. ఏకంగా టిక్కెట్ కోసం 15 మంది దరఖాస్తు చేసుకోగా.. ప్రధానంగా పార్టీలో చేరిన కొత్తజయపాల్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి రోహిత్‌రావు, నగరపార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ మధ్యనే టిక్కెట్ పోటీ ఉంటుందని అందరూ భావించారు. తీరా బొమ్మకల్ సర్పంచ్ పురుమళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో సమీకరణాలు మారాయి. కొత్త జయపాల్‌రెడ్డికే టిక్కెట్ వస్తుందని అందరూ భావించిన సమయంలో ఆయన ఆ పార్టీ నుంచి వీడి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఇక పురుమళ్లకే టిక్కెట్ కన్ఫార్మ్ అన్న సంకేతాలు రావడంతో ఆ పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు. బయటవారికి ఎలా టిక్కెట్ ఇస్తారంటూ అధిష్టానాన్ని ప్రశ్నించారు. పలు కేసులు, బైండోవర్లు ఉన్న 'పురుమళ్ల'కు టిక్కెట్ ఎలా ఇస్తారంటూ నిలదీశారు. ఈ క్రమంలో అంగ, ఆర్థిక బలం ఉన్న అధికారపార్టీ అభ్యర్థి ఓ వైపు, ఎంపీగా ఉన్న సంజయ్ మరోవైపు పోటీలో ఉండగా.. ఇక్కడ గెలుపుపై పెద్దగా ఆశ లేని 'హస్తం' అధిష్టానం పార్టీ విధేయుడిగా ఉన్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఫైనల్ చేస్తుందన్న చర్చ సాగుతుండటం గమనార్హం.

సిరిసిల్ల కేండిడేట్‌పై ఇంకా నాన్చుడు ధోరణి

సిరిసిల్లలో బలమైన నాయకునిగా ఉన్న బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్, ఆ పార్టీ అభ్యర్థి కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థిపై మొన్నటివరకూ సర్వత్రా ఆసక్తి నెలకొంది. అందుకు కారణాలు లేకపోలేదు. కాంగ్రెస్ ఫస్ట్, సెకండ్ లిస్టుల్లో అక్కడ టిక్కెట్ కోసం పోటీ పడుతున్న కేకే మహేందర్‌రెడ్డి పేరును ఖరారు చేయలేదు. బయట నుంచే బలమైన అభ్యర్థిని తీసుకొచ్చి పోటీలోకి దింపుతుందని కొన్ని రోజులు చర్చ సాగినా ఇప్పుడు ఆ ఊసే లేదు. అయినప్పటికీ ఇంకా అక్కడ అభ్యర్థిని ఖరారు చేసే విషయమై ఇంకా నాన్చుడు ధోరణిలో ఉన్న 'హస్తం' హైకమాండ్‌పై అక్కడి శ్రేణులు తీవ్ర అసంతృప్తిలో ఉండిపోయారు.

ఇద్దరు కీలక నేతల పట్టుతో రెండు స్థానాల్లోని బీజేపీలో ప్రతిష్టంభన

బీజేపీ తరుపున కరీంనగర్ ఎంపీగాఉన్న బండి సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న ఈటల రాజేందర్ మధ్య ఆధిపత్యపోరు ఉందనే చర్చ రాజకీయవర్గాల్లో ఉండనే ఉంది. ఈ నేపథ్యంలో వారి మద్దతుదారులుగా ఉన్నవారికి టిక్కెట్ ఇప్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు వేములవాడ, హుస్నాబాద్ స్థానాల్లో ప్రతిష్టంభన నెలకొనేలా చేసింది. ఇందులో వేములవాడ నుంచి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పని చేసిన తులఉమ టిక్కెట్‌పై హామీతోనే 'కారు' దిగి 'కమలం' పార్టీలో ఈటల రాజేందర్ మద్దతుతో చేరారు. అయితే అక్కడ కేంద్ర మాజీ మంత్రి చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నాడు. దీంతో ఉమకు టిక్కెట్ ఇప్పించేందుకు 'ఈటల', వికాస్‌రావును ఖరారు చేసేందుకు 'బండి' అధిష్టానం వద్ద ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే పరిస్థితి హుస్నాబాద్‌లోనూ నెలకొంది. సంజయ్ మద్దతుతో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన బొమ్మ శ్రీరాంచక్రవర్తికి హుస్నాబాద్ టిక్కెట్ కన్ఫార్మ్‌అని అందరూ భావించారు. తీరా పార్టీ స్టేట్ చీఫ్ నుంచి సంజయ్ తొలగిపోవడం, ఆ పార్టీ ఈటల రాజేందర్ ప్రాబల్యం పెరగడంతో ఇప్పుడు హుస్నాబాద్‌లో శ్రీరాంచక్రవర్తికి పోటీగా జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈయనకు 'ఈటల' మద్దతు ఉండటం గమనార్హం. ఇక పెద్దపల్లిలో పరిస్థితి వేరేలా ఉంది. అక్కడ బీజేపీ టిక్కెట్ ఆ పార్టీలో సీనియర్‌గా ఉన్న దుగ్యాల ప్రదీప్‌కుమార్‌కే వస్తుందని అందరూ భావించగా... అనూహ్యంగా బీఆర్ఎస్‌లో టిక్కెట్ ఆశించి భంగపడిన నల్ల మనోహర్‌రెడ్డి 'కారు' దిగి 'కమలం' పార్టీలో చేరారు. మరో రెబల్.. సురేష్‌రెడ్డి కూడా బీజేపీకి వచ్చారు. దీంతో ఆ స్థానం ఎవరికి కేటాయించకుండా అధిష్టానం ఇంకా నాన్చుతోంది.

తొలిరోజు ఏడు స్థానాల్లో స్వతంత్రుల నామినేషన్లు

శుక్రవారం తొలిరోజు నామినేషన్ల స్వీకరణ ఘట్టంలో కేవలం ఏడు స్థానాల్లోనే దరఖాస్తులు వచ్చాయి. అందులో ధర్మపురి స్థానంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి దూడ మహిపాల్ నామినేషన్ వేశారు. మరో సెట్‌ను ఇండిపెండెంట్‌గా వేశారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి పిరమిడ్ పార్టీ తరుపున డాక్టర్ వి. సత్యనారాయణ, కోరుట్ల స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్ వేశారు. కరీంనగర్ సెగ్మెంట్‌లో ముగ్గురు స్వతంత్రులు కోట శ్యామ్ కుమార్, నగునూరి ఎల్లయ్య, బెల్లపు కరుణాకర్ నామినేషన్లు దాఖలు చేశారు. హుజూరాబాద్‌లో పిరమిడ్ పార్టీ తరుపున చింత అనిల్‌కుమార్ ఒక సెట్ నామినేషన్ వేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గానికి విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున తుమ్మెర మన్మోహన్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున పెరుమాండ్ల వేదభూషణ్ నామినేషన్ వేశారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ తరుపున కారుపూరి నరేష్‌కుమార్ నామినేషన్ వేయడం గమనార్హం. మిగిలిన ఐదు స్థానాలు మంథని, చొప్పదండి, మానకొండూర్, వేములవాడ, సిరిసిల్లలో ఇంకా నామినేషన్ల బోణీ కాలేదు.

అభివృద్ధిని చూసి ఓటేయండి..

నవతెలంగాణ- కోరుట్ల

పట్టణాలు, గ్రామాలు, వార్డుల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కోరుట్ల పట్టణంలో జరిగిన ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. గతంలో పెన్షన్ రూ.70. 200 ఇచ్చే వారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన తరువాత వెయ్యి రూపాయలు చేశా మన్నారు. తాను కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉండి కూడా బీడీ కార్మికులకు పెన్షన్ ఇప్పించలేకపోయానని, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు. మళ్లీ ఐదేండ్ల పాలనలో ఏడాదికి రూ.500 పెంచుతూ రూ.5వేల పెన్షన్ చేస్తామన్నారు. గత రెండు పర్యాయాలు రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేశామని, మళ్లీ ప్రక్రియ ప్రారంభమైన సమయంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందన్నారు. ఎన్నికలు పూర్తయిన తరువాత రైతులందరికీ లక్ష లోపు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ రైతులను పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా మ్యానిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని చెప్పారు. ధరణి పోర్టల్‌ను కాంగ్రెస్ నాయకులు బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నారని, ధరణి ద్వారానే రైతులకు రైతుబంధు ఇస్తున్నామని, ధరణి లేకపోతే రైతుబంధు ఎలా వస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులను అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి నీటి పన్నులు లేకుండా సాగునీరందిస్తున్నామన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ బాగా చదువుకున్న వ్యక్తి అని, ఉద్యమంలో తాను నిరాహార దీక్ష చేస్తే బాగోగులు చూశారని గుర్తు చేశారు. సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ స్పీకర్ నాయిని నర్సింహా రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, నియోజకవర్గంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం


శవయాత్రలో గ్రామ ప్రజలు


అభిలాష్ (ఫైల్)

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని ఖాసింపేట గ్రామానికి చెందిన సందవేణి లక్ష్మణ్- మంజుల దంపతుల పెద్ద కుమారుడు సందవేణి అభిలాష్ అలియాస్ టింకు(21) బుధవారం రాత్రి తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ మోయతుమ్మెద వాగు బ్రిడ్జిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. 38 గంటలు రెస్క్యూటీమ్, జాలర్లు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం దక్కలేదు. శుక్రవారం ఉదయం మోయతుమ్మెద వాగు బ్రిడ్జి కింద కరీంనగర్ వైపు నీళ్లలో తేలాడు. కొడుకు మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామ బస్టాండ్ యూత్ సభ్యులు తన మిత్రుడి మరణాన్ని తట్టుకోలేకపోయారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు, యువజనులు మోయతుమ్మెద వాగు వద్ద కాపు కాచారు. మృతదేహం తేలిన సమాచారం అందిన గ్రామం మొత్తం మోయతుమ్మెద వాగు వద్దకు చేరుకున్నారు. అంతిమ యాత్రలో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

చట్టం ముందు అందరూ సమానులే

కరీంనగర్ సీపీ అభిషేక్ మహంత్



నవతెలంగాణ - భగత్‌నగర్ :

చట్టం ముందు అందరూ సమానులే అని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంత్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా ఎన్నికల నియమావళిని అమలు చేస్తామని అన్నారు. చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు.

సమస్యలకు నిలయం.. జిల్లా గ్రంథాలయం

- పురాతన భవనంలో అరకొర వసతులు
- వేదిస్తున్న సిబ్బంది కొరత
- అందుబాటులో లేని పోటీ పరీక్షల పుస్తకాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం సమస్యలకు కేరాఫ్‌గా మారింది. పురాతన భవనంలో కొనసాగుతున్న జిల్లా గ్రంథా యంలో కనీస వసతులు లేక పాఠకులు, పోటీ పరీక్షలకే ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది కొరత కూడా ప్రధాన కారణం. ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు గ్రంథాలయం కొనసాగుతుంది. రోజు వారీగా సుమారు 200 మంది పాఠకులు పఠనం చేస్తున్నా.. కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. దీంతో గ్రంథాలయానికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది.

వేదిస్తున్న సిబ్బంది కొరత..

గ్రంథాలయంలో సిబ్బంది కొరత ఉంది. ప్రస్తుతం ఒక గ్రేడ్ 2 లైబ్రేరియన్, ఇద్దరు పార్ట్ టైం ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరితో పాటు జిల్లా గ్రంథాలయానికి ఒక సెక్రటరీ, రికార్డు అసిస్టెంట్, ఇద్దరు లైబ్రేరియన్స్ విధులు నిర్వహించాలి. కానీ ఇక్కడ అలాంటివి ఏమి అమలు కావడం లేదనే చెప్పాలి.



మౌలిక సదుపాయాలు కల్పన ఎక్కడ..

జిల్లా గ్రంథాలయం పురాతన భవనంలో కొనసాగుతుండగా అందులో కూడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేవు. ఆ భవనం సరిపడ లేకపోవడంతో ఆ భవనం ముందు ప్రదేశంలో ఖాళీ స్థలంలో పాఠకుల కోసం రేకుల షెడ్డును నిర్మించారు. అందులోనూ పాఠకులు తమ పఠనాన్ని కొనసాగిస్తున్నారు. గ్రంథాలయం మొత్తానికి ఒకే ఒక్క అటాచ్డ్ మూత్రశాల ఉంది. అది కూడా సరిపోవడం లేదనేది పాఠకులు పేర్కొంటున్నారు. గ్రంథాలయానికి నూతన భవనం నిర్మిస్తున్న అది అందుబాటులోకి రావడానికి సంవత్సర కాలం పట్టేలా ఉంది. వైఫై, కంప్యూటర్లు, దినపత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉన్న భవనం సరిగా లేక పోవడంతో పాఠకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



బయట ఏర్పాటు చేసిన స్టడి హాల్

ఉద్యోగాల సాధన ..

అరకొర వసతులతోనే పలువురు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. ఎస్బిఐ బ్యాంకులో ఐదుగురు, వివిధ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఆరుగురు ఉద్యోగాలు సాధించారు. టెట్ పరీక్షలో సుమారు 60 మంది అర్హత సాధించారు.

సమస్యలు, సిబ్బంది కొరత గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ శకుంతలను వివరణ కోరగా సమస్యలు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే. సమస్యల పరిష్కారానికి, సిబ్బంది నియమకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

మద్యం పట్టివేత



పోలీసుల ఎదుట పట్టుబడిన మద్యం బాటిళ్లు

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని ఎక్స్‌సైజ్ పోలీసులు పట్టుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు వెళ్లి దాడి చేసి మద్యం పట్టుకున్నట్టు ఎక్ససైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాధ తెలిపారు. అక్రమ మద్యం నిలువ ఉన్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు 79కేసులు నమోదు చేసి,17 మందిని అరెస్టు చేశామని, వారి వద్ద నుంచి 440లీటర్ల గుడుంబా,160కిలోల బెల్లం,134లీటర్ల మద్యం, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని,31,665లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు. వివిధ కేసుల్లో ఇప్పటివరకు 26మందిని బైండోవర్ చేశామన్నారు.

వల్లంపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, వల్లంపల్లి చైర్మన్ రవీందర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడాప్సన్ అఫిసర్ వేణుమాధవ్, ఏఈవో సురేందర్ నాయక్, సీఈవో తొర్తి గోపి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గోవిందారంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలం గోవిందారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా గడపగడపకు ప్రచారాన్ని మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఈదుల లింగంపేట సర్పంచ్ వంగ వెంకటేశం, మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో గులాబీ దండు కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉదగిరి రమ్య ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ లింగారెడ్డి, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, ఎంపీటీసీలు మకిలీ దాసు, నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్, దేశాయిపేట గ్రామ సర్పంచ్ నాంచారి స్వప్న రాజేందర్, లక్ష్మణ్, భగవంతు, సామ నరేష్ పాల్గొన్నారు.



మ్యానిఫెస్టో అందజేస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిన యువ న్యాయవాదులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎరుపటి మహేందర్, బాలే ప్రవీణ్, గుగ్గిల్ల రాజేందర్, విశ్వ దత్తు, లింగంపెల్లి సురేష్, చెట్టే రాజ్ కుమార్, ఎండీ అక్బర్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మెట్ట మహేందర్, చీటీ రామకృష్ణారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, రామిడి జగన్, సద్దాం, సురేష్, బెజ్జరపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

రవి శంకర్‌కు చింతల్లపల్లి పాలకవర్గం మద్దతు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని చింతల్లపల్లి గ్రామ సర్పంచ్ మల్యాల మహిపాల్, పాలకవర్గం బిఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్టు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావుకు శుక్రవారం ఏకగ్రీవ పత్రాన్ని అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్, పర్లపల్లి ప్రసాద్, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెగడపల్లి

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖరరావు అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని దోమలకుంట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ లు ఈరెల్లి శంకర్, తాటిపర్తి శోభారాణి,ఎంపీటీసీ పూసాల శోభ తిరుపతి, కడారి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి,తడగొండ రాజు, ప్రధానకార్యదర్శులు చాట్ల భాస్కర్,గోగూరి సతీష్ రెడ్డి, కిసాన్ సెల్ పటేల్ సత్యనారాయణ రెడ్డి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొండం మధుసూదన్, కార్యదర్శి జీలా రాకేష్, సింగసాని స్వామి, మల్లేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలోని భూషణ్‌రావు పటేల్ గ్రామంలో మాజీ ఎంపీపీ లోక భువనేశ్వరి శేషింధర్ ఆధ్వర్యంలో ఇంటింటీ ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజ నేయులు, మండల రైతు సమితి సభ్యులు మహేందర్, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

మద్యం బాటిల్ పట్టివేత



పట్టుబడిన మద్యం బాటిళ్లు

నవతెలంగాణ-వెల్గటూర్

అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పోలీసులు పట్టుకున్నారు. వెల్గటూర్ మండలంలోని స్తంబంపల్లి వద్ద ఫ్లయింగ్ స్కాడ్ ఆఫీసర్ చలపతి రాజు ఆధ్వర్యంలో తనిఖీ చేసి రూ.10వేల విలువ గల మద్యం బాటీళ్ళు పట్టుకుని ఆబ్కారీ శాఖకు తరలించినట్లు ఆయన తెలిపారు.

సీసీఐ పత్తి కొనుగోలుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

నవతెలంగాణ-వెల్గటూర్

సీసీఐ ద్వారా పత్తి అమ్ముకొనేందుకు ఆధార్ అనుసంధానం ఓటిపి తప్పని సరి చేసుకోవాలని వెల్గటూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తెలిపారు. సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)పత్తి కొనుగోలు, చెల్లింపుల కోసం ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకును వెబ్‌సైట్‌లో https://dbtbharat.gov.in%/) https://myaadhaar. uidai.gov.in లింక్ ద్వార పరిశీలించుకొని బ్యాంకు ఖాతా వాడుకలో ఉన్నదా? లేదా? చూసుకోవాలని తెలిపారు. ఒకవేళ బ్యాంకు ఖాతా వాడుకలో లేనట్లాయితే దానిని వాడుకలోనికి వచ్చేలాగా సరి చేసుకోవాలన్నారు.

ముదిరాజ్‌ల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును ఓటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంట కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, గ్రామ సర్పంచ్ ధర్మపురి జలందర్,ఉప సర్పంచ్ పాలేపు లత గణేష్,బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడిలా గంగాప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నారపు నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లూరి రమేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీని నమ్మితే దగా చేస్తారు

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర : కాంగ్రెస్, బీజేపీని నమ్మితే దగా చేస్తాయని బీఆర్ఎస్ చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్, కొండాయపల్లి, వెంకటాయపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోల ద్వారా ప్రజలను మరొకసారి మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్ర పన్నాయన్నారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మీ ఎందుకు అమలు చేయడంలేదని, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయలేక పోయారని విమర్శించారు. పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరామ్ మధుకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, శ్రీమల్ల మేఘరాజ్, వడ్లూరి అనితఆదిమల్లు, ఆముదాల వెంకటమ్మ, బీఆర్ఎస్ నాయకులు వెంకటరమణారెడ్డి, తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

కాంగ్రెస్, బీజేపీ మోసగాళ్ల పార్టీలు

మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కొత్తపల్లి

తెలంగాణకు రోడ్లు, నీళ్లు, కరెంటు తేని మోసగాళ్ల పార్టీలు కాంగ్రెస్, బీజేపీ అని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలం నాగుల మల్యాల, కొండాపూర్ ఐలోనిపల్లి, కాజీపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామస్తులు గంగులకు ఘన స్వాగతం పలుకగా.. డప్పు చప్పుళ్ల మధ్య పాదయాత్ర చేసి ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెచ్చుకున్న తెలంగాణను ఆంధ్రుల చేతుల్లో, దొంగల చేతిల్లో పెట్టకండి అని అన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసుకోవడానికి కేసీఆర్ చేతుల్లో పెట్టండి, తనకు ఓటేసి గెలిపించండి అని అభ్యర్థించారు.

ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు బీఆర్ఎస్‌తోనే పరిష్కారం : మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజల, ఉపాధ్యాయ, ఉద్యోగుల జీవితాలలలో పెను మార్పులు తీసుకచ్చి జీవన ప్రమాణా స్థాయిని పెంచిందని, మరోసారి బీఆర్ఎస్‌ని అధికారంలోకి తీసుకచ్చి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో పాటు పలు సంక్షమే, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. వ్యవసాయరంగానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంట్‌తో పాటు మంచి వేతనాలను వర్తింపజేశారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుని మంచి ఫిట్‌మెంట్‌తో వేతనాలు సాధిద్దాం అన్నారు. ఆయనవెంట మాజీ పీఆర్‌టీయు అసోసియేట్ అధ్యక్షుడు వీరమల్ల నర్సింగరావు ఉన్నారు.

ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ - ఇల్లందకుంట

ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి, కనగర్తి, మల్యాల, లక్ష్మాజిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే ఇల్లందకుంట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని



నవతెలంగాణ - రామడుగు

మండలంలో గోపాల్‌రావుపేటలోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని వడ్లూరి వంశీక రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 14 పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూర్ గ్రామంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 14 విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా అమెను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు.

కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా ఇమ్రాన్



నవతెలంగాణ - జమ్మికుంట

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జిగా ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్‌ను నియమిస్తూ ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి ఎస్‌వై.థామస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎండి.ఇమ్రాన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు థామస్, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి



నవతెలంగాణ - చొప్పదండి

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి సూచించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సెక్రెటరీ మల్లేశం, సూపర్‌వైజర్ శ్రవణ్‌కుమార్, జిల్లా రైస్‌మిల్లర్ సంఘ అధ్యక్షుడు నర్సింగరావు, పీఏసీఎస్ సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి, మిల్లర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రాగంపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీఈవో చీకటి కుమారస్వామి ప్రారంభించారు. రైతులు తేమ శాతాన్ని 16, 17 ఉండాలని సూచించారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులకు స్వాగతం

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లాకు చెందిన నాలుగు నియోజక వర్గాలకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఆర్‌అండ్‌బీ సర్క్యూట్ గెస్ట్ హౌజ్‌కు చేరుకోగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చొప్పదండి, కరీంనగర్ నియోజక వర్గాలకు చెందిన ఎన్నికల వ్యయ పరిశీలకులు శివ్ కుమార్, మానకొండూర్, చొప్పదండి నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు చిట్టే యోగేష్ సుగ్దియో లకు కలెక్టర్ జిల్లాలోని నియోజకవర్గాల, మండలాలు, పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలు వివరించారు.

రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తుమ్మేటి



రేవంత్‌రెడ్డి కలిసిన తుమ్మేటి సమ్మిరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట : బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి హైదరాబాద్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి రాహుల్ గాంధీ ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా తుమ్మేటి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి తనవంతు కృషిచేస్తానని చెప్పారు.

10లోపు 100శాం ఇంటి పన్నులు వసూలు చేయాలి : డీపీఓ వీరబుచ్చయ్య



నవతెలంగాణ - శంకరపట్నం : ఇంటి పన్నుల వసూళ్లువందశాతం నవంబర్ 10లోపు పూర్తి చేయాలని కరీంనగర్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య సూచించారు. శుక్రవారం శంకరపట్నం, సైదాపూర్, వీణవంక మండలాల మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పన్నుల వసూలు, పారిశుధ్యం, షెడ్లు వినియోగం, సీసీ చార్జీలు, నిధుల వినియోగం తదితర అంశాలపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎల్‌పీఓ లత, శంకరపట్నం ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓలు ఎండి బషీరుద్దీన్, ప్రభాకర్, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి, ఎస్‌బీఎం రమేష్, కళ్యాణి, రవీందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

ఈ నెల 27న కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు రీజియన్‌లోని వేములవాడ డిపో నుండి నడపనున్నట్టు కరీంనగర్ రీజియన్ మేనేజర్ సుచరిత తెలిపారు. కరీంనగర్ మీదుగా నడుపబడే ఈ సర్వీసు నవంబర్ 25వ రాత్రి 8గంటలకు వేములవాడ బస్టాండ్ నుండి బయలుదేరి కరీంనగర్‌కు చేరి అక్కడి నుండి రాత్రి 9గంగలకు అరుణాచలం బయలుదేరుతుంది. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, నెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం నవంబర్ 26వ తేదీ రాత్రి 8గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నవంబర్ 27న సాయంత్రం 5 గంటలకు బయలుదేరి నవంబర్ 28న ఉదయం అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠ దర్శనానంతరం కరీంనగర్‌కు అదే రోజు సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుంది.

ఈ బస్సు సర్వీసులో ఒక్కొక్క ప్రయాణికునికి రూ.4500 టికెట్ ధరగా నిర్ణయించారు. ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్‌ఆర్టీసీ వెబ్సైట్ షష్.ంతీ-ఔశీఅశ్రీఱఅవ.ఱఅ లో సర్వీసు నెంబర్ 75555ను ఎంపిక చేసుకొని తమ టికెట్లు రిజర్వు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వేములవాడ డిపో మేనేజర్ 9959225926, 7382851826 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మొదటి రోజు మూడు నామినేషన్లు

నవతెలంగాణ - కరీంనగర్ : అసెంబ్లీ పోరుకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి మొదటి రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. చింతకుంటకు చెందిన ఫొటోగ్రాఫర్ బెల్లం కరుణాకర్ సైకిల్‌పై వచ్చి నామినేషన్ వేశాడు. విద్యానగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త కోట శ్యాంకుమార్ నడుచుకుంటూ వచ్చి నామినేషన్ వేశాడు. ముకరంపురకు చెందిన నగునూరి ఎల్లయ్య ఆటోలో వచ్చి నామినేషన్ వేశాడు. రిటర్నింగ్ అధికారి కే.మహేశ్వర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు.

హుజురాబాద్‌లో ఒక నామినేషన్

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్.రాజు తెలిపారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన చింత అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

మద్యం స్వాధీనం

నవతెలంగాణ - తిమ్మాపూర్ : అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అన్నారు మండలంలోని మన్నెంపులి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి తనిఖీలు చేపడుతుండగా గ్రామానికి చెందిన కోయడ రవిచంద్ర అనే వ్యక్తి తన ది చక్ర వాహనంపై అక్రమంగా రవాణా చేస్తు మద్యం బాటిళ్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీఆర్ఎస్‌ను ఓడించడానికి సిద్ధం కావాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి బీఆర్ఎస్ విద్యార్థి, నిరుద్యోగ యువతను విస్మరించిందని, 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ఎస్‌ని, కేసీఆర్‌ని ఓడించడానికి విద్యార్థి, నిరుద్యోగులు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. 'విద్యార్థి, నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్‌ని ఓడిద్దాం' అని పిలుపునిస్తూ బీఆర్ఎస్ విద్యారంగ వైఫల్యాలపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపొందించిన చార్జ్‌షీట్ ప్రతులను కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో విడుదల చేసి మాట్లాడారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరావు వెంకటేష్, మచ్చ రమేష్, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన పెద్ది నరేష్ ఇటీవల యాక్సిడెంట్‌లో మృతిచెందాడు. యుప్ప టివి అధినేత పాడి ఉదయానందరెడ్డి నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహకారాన్ని స్థానిక ఉపసర్పంచ్ దంసాని తిరుపతి చేతుల మీదగా అందజేశారు.

నవతెలంగాణ

రాజన్న సిరిసిల్ల

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

- రాజకీయ పార్టీలు, మీడియా, ప్రజలు సహకరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



నవతెలంగాణ - సిరిసిల్ల : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించనున్నామని, ఇందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. శుక్రవారం ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ జారీతో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథంలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. నామినేషన్‌ల ప్రక్రియపై పలు అంశాలు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అప్లికేషన్ సక్సెస్ అయిన తర్వాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి కాపీలను రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఇవ్వాలని, అభ్యర్థులను ఎన్నికల నిబంధనలు అన్నీ పాటించాలని సూచించారు.

పటిష్ట బందోబస్తు, ఎక్కడికక్కడ నిఘా...

ఎన్నికల్లో ఓటర్లను డబ్బులు, మద్యం, ఇతర కానుకలతో ప్రలోభపెట్టేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లాలో వీడియో నిఘా బృందాలు, వీడియో వ్యూయింగ్ టీమ్‌లు, అకౌంటింగ్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలియన్స్‌లో ఖర్చుల పర్యవేక్షణ బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిల్లా సరిహద్దుల్లో 07చెక్ పోస్టులు, 05 డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని వివరించారు. సిరిసిల్ల ,వేములవాడ నామినేషన్ల కేంద్రాల వద్ద 100 సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రెండు బీఎస్‌ఎఫ్ కంపెనీల 200మంది సాయుధ బలగాలురాగా త్వరలో మరో 4కంపెనీల సాయుధ బలగాలు వస్తాయని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస వసతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో గల 547 పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి, కనీస వసతులపై నివేదిక సమర్పించడం జరిగిందని, అందులో 198 పోలింగ్ కేంద్రాల్లో కొన్ని వసతులు సక్రమంగా లేవని చెప్పారన్నారు. 198పోలింగ్ కేంద్రాల్లో 157పోలింగ్ కేంద్రాల వసతులను మెరుగుపరిచామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. మిగతా 41పోలింగ్ కేంద్రాల్లో వసతులను సాధ్యమైనంత త్వరగా మెరుగుపరచాలని, సంబంధిత సెక్టోరియల్ అధికారులు మరోసారి అన్ని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి, సోమవారం లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ సదుపాయం, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపు సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు అన్వేష్, మీర్జా ఫసత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కమలాకర్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణశాఖ అధ్యక్షుడిగా తడక కమలాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమలాకర్ గత పది సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘంలో బీసీ ఉద్యమంలో బీసీ సమస్యల పరిష్కారంలో క్రియాశీలంగా పనిచేసినందున అతని సేవలను గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నట్టు పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘంను సిరిసిల్ల పట్టణంలో బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు పర్శ హన్మాండ్లు అన్నారు.

అమరవీరులు కలలుగన్న తెలంగాణ ఏది?


అమరవీరుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘమరెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

కేటీఆర్‌కు వ్యతిరేకంగా నవంబర్ 8న అమరవీరుల కుటుంబాలతో 200నామినేషన్లు వేయనున్నట్లు అమరవీరుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘమరెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అమరవీరుల రాష్ట్ర ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ దళిత సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి ఒక్కో నియోజకవర్గంలో 200నామినేషన్లు వేస్తామని, శుక్రవారం సిరిసిల్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి నామినేషన్ పత్రాలను తీసుకున్నట్టు తెలిపారు. ఉద్యమాలు చేయమని రెచ్చగొట్టారని, సాటి ఉద్యమకారులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. అమరువీరులు కలలుగన్న తెలంగాణ ఎక్కడ పోయిందని, స్వార్థ రాజకీయాల కోసం ఉద్యమాలు చేయించారన్నారు. లక్షల కోట్లు దండుకున్న కల్వకుంట్ల కుటుంబానికి కనీసం అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులతో మాట్లాడడానికి సమయం కూడా లేదా అని మండిపడ్డారు. 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు కేసీఆర్, కేటీఆర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తామన్నారు. లేనిపక్షంలో కల్వకుంట్ల కుటుంబాలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించే వరకు నియోజకవర్గాలను వదిలిపోమని హెచ్చరించారు. సమావేశంలో అమరవీరుల రాష్ట్ర ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ దళిత సంఘాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సెల్ఫీ దిగుదాం.. ఓటేద్దాం!



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మార్గదర్శనం మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకతపై ఏర్పాటు చేసిన సెల్ఫీ కేంద్రాన్ని సిరిసిల్ల లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేశారు. పాత్రికేయుల సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్ సెల్ఫీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం వద్ద "ఐ విల్ ఓట్... బికాజ్ ఐ లవ్ రాజన్న సిరిసిల్ల"తో ఉన్న గుర్తులను ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, పాత్రికేయులు సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోనీ ఓటర్లంతా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పోలింగ్ పూర్తయ్యే వరకు ఈ స్వీయ చిత్ర కేంద్రాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉంటుందనీ డీపీఆర్వో మామిండ్ల దశరథం తెలిపారు. ఇక్కడ సెల్ఫీ దిగి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరు తెలుసుకొనేలా, తమ ఓటు హక్కు వినియోగించుకుకోవాలన్న ఉద్దేశంతో ఈ కేంద్రం ఏర్పాటు చేశామని డీపీఆర్వో తెలిపారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : శాసనసభ ఎన్నికల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండ సామి జిల్లా కేంద్రానికి గురువారం రాత్రి చేరుకున్నారు. పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో శుక్రవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ పరిశీలకులకు మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బృందాలు వాటి పనితీరును వివరించారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం వివరాలు వెల్లడించారు.

బీజేపీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి రాజీనామా

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : సిరిసిల్లలో బీసీ నేతకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంతో ఆవేదనతో బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశసి మాట్లాడారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కోరిక మేరకు, రానున్న రోజుల్లో సిరిసిల్లకు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్వయంగా తన ఇంటికి వచ్చి కోరడంతో చేరినట్లు తెలిపారు. స్థానికుడిగా పార్టీ బలోపేతం కోసం పని చేశానని, కానీ ఎన్నికల సమయంలో స్థానికుడునైనా తనను కాదని స్థానికేతరులకు టికెట్ కేటాయించడంతో మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పద్మశాలి, బీసీ బిడ్డగా పోటీ చేస్తున్నానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటర్లు ఆశీర్వదించాలని కోరారు.

గులాబీ గూటికి మావోయిస్టు జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు

నవతెలంగాణ - కొనరావుపేట : మండలం శివంగలపల్లికి చెందిన మావోయిస్టు పార్టీ జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు నెరేళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క శుక్రవారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరింది. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీలో చేరిన ఆమెకు జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, లక్ష్మీ నరసింహా రావులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలతో పోలిస్తే తెలంగాణ ఉద్యమ పార్టీగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. సుమారు 19ఏండ్ల పాటు మావోయిస్టు పార్టీలో జిల్లా కమిటీ సభ్యురాలిగా, తెలంగాణ ప్రెస్ ఇంచార్జ్‌గా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించిన జ్యోతి ఇటీవలే పార్టీని వీడిన సంగతి తెలిసిందే.

అన్ని వర్గాల ప్రజల బతుకులకు భరోసా బీఆర్ఎస్‌తోనే..

వేములివాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



నవతెలంగాణ - వేములవాడ రూరల్ : పేద ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అన్ని వర్గాల ప్రజలకు బతుకులపై భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీకే మళ్ళీ ఒకసారి అవకాశం ఇవ్వాలని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో గడపగడపకు గులాబీ జెండా లో భాగంగా శుక్రవారం వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల, చెక్కపల్లి, అచ్చన్న పల్లి గ్రామాల్లో జడ్పీ చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో గ్రామస్తులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాకముందు పరిస్థితులు ఎలా ఉండే నేడు రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏష వాణి-తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడీ, పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచులు పాల్గొన్నారు.

'కేటీఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది'



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని ఆ పాలనను అంతమొందించడానికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సారంపల్లి, రామచంద్రాపూర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నవతెలంగాణ
6
పెద్దపల్లి
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ
- ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్‌లో రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు
- నవంబర్ 10 వరకు నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 23 రామగుండం శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ నియమావళి 1961లోని 3వ నియమం ప్రకారం రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి లేదా అతని ప్రతిపాదకులు నవంబర్ 10వ తేది వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు రామగుండంలోని ఎన్టీపీసీజ్యోతి నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు రిట



ర్నింగ్ అధికారికి లేక సహాయ రిటర్నింగ్ అధికారి, రామగుండం తహసిల్దార్‌జి.కుమారస్వామిలకు నామినేషన్ పత్రాలు సమర్పించాలని అన్నారు.

మంథని అభివృద్ధి పుట్ట మధూకర్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మంథని:
మంథని అభివృద్ధి చెందాలంటే జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం మంథని మండలం పోతారం గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యా నిఫెస్టో, జడ్పీ చైర్మన్ పుట్ట మధు సొంత మ్యానిఫెస్టోపై ఇంటింటి ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు తగరం సుమలత శంకర్ లాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్‌లు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సెపక్ టాక్రా... సెస్టో బాల్ జాతీయ స్థాయి జట్ల ఎంపిక

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
తెలంగాణ సెస్టోబాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో 8వ కాలనీ సీఈఆర్ క్లబ్‌లో 5వ సీని యర్,2వ సబ్ జూనియర్ బాలబాలికల రాష్ట్ర జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓసీపీ-1హెచ్‌వోడీ బేస్ వర్క్ షాప్ జీఎస్ నజీర్ అహ్మద్, సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు పాల్గొని క్రీడాకారులకు ఆటలో బాగా రాణించాలని, క్రీడాకారులు నిత్యం సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. సెస్టోబాల్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి డిసెంబర్ 15 నుంచి17 వరకు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెలు యాదవ్, సత్యనారాయణ, నవీన్, భీమేష్, అంజయ్య యశ్వంత్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
బహుజన్ సమాజ్ పార్టీ సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుంచి అంతడ్పుల రాజేశ్వరి, దుబ్బాసి లక్ష్మీ, జెట్టి ప్రేమలత, అంతడ్పుల శారదలతో పాటు 200 మందికిపైగా బహుజన్ సమాజ్ పార్టీలో చేరగా వారికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మహిళలను ఓటర్లగానే చూశారే తప్ప స్వయం ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమ య్యారని అన్నారు. ఎన్నికలవేళ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంపల్లి బాబు, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కోశాధికారి ఆల్లపు చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దాసరి ఉష

యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా గోదారి సందీప్

నవతెలంగాణ:యైటింక్లయిన్ కాలనీ:
రామగుండం కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గోదారి సందీప్ నియామకమైనట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.ఈ సందర్భంగా గోదారి సందీప్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఓ సైనికుడిలా పని చేస్తానని తెలిపారు.

ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేసి తీరుతామని తద్వారా ప్రజలకు మేలు చేకూరు తుందని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి చింతకుంట పావని స్పష్టం చేశారు. మండలంలోని భూపతిపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేతి గుర్తుపై ఓటు వేసి విజయరమణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జమున తిరుపతి,నాయకులు ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, కల్లెపల్లి జానీలు పాల్గొన్నారు.



విజయ రమణారావుకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న పావని

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ- పెద్దపల్లి
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 3 నియోజకవర్గాలకు ఎన్నికల కమిషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమిషన్ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆశిష్ యాదవ్, ఐఆర్ఎస్, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల కు సంయుక్తంగా సునీల్ శ్రీవాత్సవ్ ఐఆర్ఎస్‌లను ఎన్నికల పరిశీలకులుగా నియమించడం జరిగింది.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ చాంబర్‌లో ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం



ఏర్పాటుచేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు వీడియో సర్వేలెన్సు బృందాలు, వాటి పనితీరు తదితర అంశాలను కలెక్టర్ ఎన్నికల పరిశీకులకులకు వివరించారు.

అవకాశం కల్పించండి.. అభివృద్ధి చేస్తా

వ్యాపారస్తులను కోరిన బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

నవతెలంగాణ-గోదావరిఖని:
వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్‌లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతి షాపుకు వెళ్లి వారిని కలుస్తూ బీజేపీకి ఓటు వేసి ఒక్క అవకాశం కల్పించాలని వ్యాపారస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కళ్యాణ్‌నగర్, లక్ష్మీ నగర్ లలో వ్యాపారస్తులు సమస్యలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీకి ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే వ్యాపారస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



వ్యాపారులను ఓటు అభ్యర్థిస్తున్న కందుల సంధ్యారాణి

ముస్లీం మైనార్టీల సంక్షేమానికి

తెలంగాణ ప్రభుత్వం కృషి

బీఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రంజాన్ పండుగను పేద ముస్లీంలకు రంజాన్ కానుకలు అందిస్తున్నారని చెప్పారు. పేద ముస్లీం విద్యార్థులకు మైనార్టీ రెసిడెంట్ స్కూళ్లను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యాబోధనను అందిస్తుంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, ముదాం శ్రీనివాస్‌లు ఉన్నారు.



ఎన్ని కుట్రలు చేసినా నా గెలుపును ఆపలేరు

రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
అధికార పార్టీ నాయకులు నాపై అసత్య ప్రచారాలతో ఎన్ని కుట్రలు చేసినా నా గెలుపును ఆపలేరని రామగుండం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.8వ కాలనీ 15వ డివిజన్ కార్పొరేటర్ బదవాత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని పాదయాత్ర చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పావుల వడ్డీకే రుణాలు అందేవని అన్నారు. నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజల కోసం పోరాటం చేస్తానని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.అంతకు ముందు భారీ బైక్ ర్యాలీగా వచ్చి రాజ్ ఠాకూర్‌కి పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్,పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథికి

ఆనంద్ రాజీనామా

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
తెలంగాణ సాంస్కృతి క సారధి పెద్దపల్లి జి ల్లా కళాకారుడు కల్లూరి ఆనంద్ రాజీ నామా చేస్తున్నట్లు ప్రక టించారు. శుక్రవా రం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆనంద్ మాట్లా డుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని గతంలో పిలుపునిచ్చాడని, ఆయన శిష్యుడిగా అయన ఆశయాల బాటలో ప్రయాణించడానికి సాంస్కృతిక సారధికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గద్దర్ ఆశయాల కోసం కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ఆట-పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తానన్నారు.

ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు

వాహనం తనిఖీ

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా శాసన మండలి ఎమ్మెల్సీ తాడిపర్తి భాను ప్రసాద్ రావు వాహనాన్ని సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లెలో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద అధికారులు తనిఖీ చేశారు. భాను ప్రసాదరావు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించారు.

బీఎస్పీలో చేరిన వార్డు కౌన్సిలర్ మహంతకృష్ణ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం నందు పెద్దపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు,16వ వార్డ్ కౌన్సిలర్ రాజం మహంతా కృష్ణ యాదవ్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, కౌన్సిలర్ పోతని పురుషోత్తం పాల్గొన్నారు.

మొదటి రోజు నామినేషన్లు నిల్

నవతెలంగాణ-మంథని:
ఎన్నికల ప్రక్రియలో తొలి ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కాగా తొలి రోజు ఎలాంటి నామినేషన్ దాఖలు చేయబ డలేదని మంథని రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో హనుమ నాయక్ పేర్కొ న్నారు. నియోజకవర్గ స్థాయి అధికారులను సమన్వయపరుస్తూ ఎన్నికలు సజావుగా జరిగేటట్లు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కుడిదలశివ ఆధ్వర్యంలో ఎస్‌యండ్ పీసీటీమ్ సభ్యులు శుక్రవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేరారు.

నా హయాంలోనే అభివృద్ధి

▸ పనిచేసే నాయకుడికే పట్టం కట్టాలి ▸ ఎమ్మెల్యే అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



నవతెలంగాణ-కోల్‌సిటీ,గోదావరిఖని :
ఉన్నత విద్యావంతుడు, ఆర్ఎఫ్‌సీఎల్ ఇంజినీర్‌గా, ఇంజినీరింగ్ ఉద్యోగ సంఘాలతో పాటు అనేక ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం వహించిన అనుభవం అతడిది. మాజీ ఎమ్మెల్యేగా, ఆర్టీసీ మాజీ చైర్మన్ గా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వ పాలకవర్గ బాధ్యతలను నిర్వర్తించిన వ్యక్తి ఆయన. అభివద్ధే తన తపన అని, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని చెబుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమారపు సత్యనారాయణతో నవతెలంగాణ మాట్లాడింది.

నవతెలంగాణ: మీరు స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేయడంపైప్రజల్లో ఎలాంటి స్పందన ఉంది..?

సోమారపు: ప్రజల నుంచి అనూహ్య స్పందన ఉంది. ప్రజలు, సన్నిహితులు, కుటుంబసభ్యుల నిర్ణయం మేరకే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా. గెలుపుపై నమ్మకం ఉంటేనే ఎవరైనా పోటీ చేస్తారు. నేను అదే నమ్మకంతో ఉన్నా. గతంలో మున్సిపల్ చైర్మన్‌గా నేను ఎంతో అభివద్ధి చేశా. అది నేను అనుకున్నదాని కంటే చాలా ఎక్కువ. ప్రజలు దానిని గుర్తించారు. ఇప్పటికీ గుర్తు పెట్టకున్నారు. నేను ప్రజలను నమ్ముకున్నా, ప్రజలు అభివద్ధిని నమ్ముకున్నారు. అభివద్ధికి నియోజకవర్గంలో నేనే కేరాఫ్ అడ్రస్. నేను చేసినన్ని పనులు ఇక్కడ ఎవరు చేయలేదు, చేయబోరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి నాకు ఉన్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాలా నిధులు తీసుకువచ్చి నియోజక వర్గాన్ని తీర్చిదిద్దా.. ఇది గ్రహించిన ప్రజలు నన్ను ఖచ్చితంగా ఆశీర్వదిస్తారు.

నవతెలంగాణ: నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలు ?

సోమారపు: చాలా కాలంగా పేరుకుపోయిన సమస్యలను నేను గెలిచిన తర్వాత పరిష్కరించాను. డ్రైనేజీ, తాగునీటి సమస్య, రోడ్లు, పారిశుధ్యం లాంటి ఎన్నో సమస్యలను పరిష్కారం చేశాను. నా తర్వాత అధికారంలోకి వచ్చిన వాళ్లు పెద్దగా అభివద్ధి చేసిందేమీ లేదు. గతంలో నేను పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించినా అది పూర్తి కాలేదు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలలు లేవు. ఇక్కడి కంపెనీల్లో వినియోగించే వస్తువులను ఇక్కడే తయారు చేసేలా ఒక వ్యవస్థ ఉండాలి. అది లేకపోవడంతో కంపెనీల అభివద్ధి, కొత్త కంపెనీల ఏర్పాటు సాధ్యం కావడం లేదు. 21 వేల ఎకరాలకు మూడు పంటలకు సాగునీరు అందించేలా నిర్మించిన మూర్మూరు, కుక్కల గూడురు టూ బండారు వాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేను గెలిస్తే వెంటనే ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువస్తా.

నవతెలంగాణ: మీరు గెలిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఏం చేస్తారు...?

సోమారపు: ఈ ప్రాంతంలో అసంఘటిత కార్మికులు అధిక శాతంలో ఉన్నారు. వారి సంక్షేమం రీత్యా పలు అభివద్ధి పనులు చేయాల్సి ఉంది. గతంలో ఇక్కడి కార్మిక వర్గం కోసం ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ప్రతిపాదించి ఈఎస్ఐ బోర్డు డైరెక్టర్‌తో నాకు ఉన్న పరిచయంతో దాని నిర్మాణానికి అనుమతి తీసుకు వచ్చా. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. ఈ ప్రాంత ప్రజలకు 24 గంటల తాగునీరు అందిస్తా. కిరాయి ఇళ్లలో ఉండే అసంఘటిత కార్మికవర్గాలకు 30 నుంచి 40 వేల ఇళ్లను నిర్మించి ఇస్తాము. గతంలో రాజీవ్ గాంధీ ఆవాస్ యోజన పథకం కింద ఈఇళ్లను ప్రతిపా దించాము. ఇళ్లు కేటాయించేందుకు ఉన్న అవకాశాలను సైతం కేంద్ర మంత్రికి సైతం వివరించాము. యువత చిన్న ఇండస్ట్రీలు పెట్టుకునేలా ప్రోత్సహకాలు అందిస్తాం. బ్యాంకులోన్లు అందిస్తాము.

నవతెలంగాణ: సింగరేణి కార్మికులకు మీరు ఇచ్చే హామీ ఎంటీ ?

సోమారపు:కోల్ ఇండియాలో అమలవుతున్న వేతనాలను సింగరేణి కార్మికులకు ఇప్పించ్చేలా కషి చేస్తా..సింగరేణిలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయిస్తా. వారికి ఈఎస్ఐ, హౌసింగ్, ఆరోగ్యం లాంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు చాలా కాలంగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయించేందుకు కషిచేస్తా. గోదావరి ప్యూరిఫికేషన్ ప్రాజెక్టు చేపడతా. సింగేరేణి అధికారులకు అందించే అదనపు బెనిఫిట్లపై విధించే ట్యాక్స్‌ను సింగరేణి చెల్లిస్తుండగా కార్మికుల విషయంలో అది అమలు కావడం లేదు. వారి జీతాల నుంచి కట్ చేస్తున్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి అందరికీ ఒకే పన్ను చెల్లింపు ఉండేలా కంపెనీపై ఒత్తిడి తీసుకువస్తా.

నవతెలంగాణ: ఓట్లు చీలిపోతే మెజారిటీ ప్రజాభిప్రాయానికి గౌరవం దక్కుతుందా ?

సోమారపు: ఎన్నికలు అనేవి ప్రజా అభిప్రాయానికి సూచిక. ఓటరు తీర్పును ఎవరూ ఊహించలేరు. నాయకులు ఎంత చేసినా ఓటు వేసే చివరి క్షణంలో ఓటరు మనసులో ఎవరు ఉంటే వారికే వేస్తారు. మెజారిటీ ఓటర్లు ముందు నుంచే తాము వేసే ఓటుపై స్పష్టతతో ఉంటారు. నేను మొదటిసారి కూడా స్వతంత్ర అభ్యర్థిగానే పోటీ చేశా. అప్పుడు గెలిచాను. ఆయా పార్టీల అభ్యర్థులు వారికి ఉన్నారు. పార్టీల ప్రాతినిధ్యం లేకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నా. ప్రజలకు ఎవరిపై నమ్మకం ఉంటే వారికే ఓటేస్తారు.

నవతెలంగాణ: మీరు ఏ వ్యూహంతో ప్రజల్లోకి వెళ్తున్నారు.?

సోమారపు: చిన్న అధికారి నుంచి, కలెక్టర్ వరకు, మంత్రి నుంచి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి వరకు అభివద్ధిపై మాట్లాడి, నిధులు తీసుకువచ్చే శక్తినాకు ఉంది. దానిలో భాగంగానే నిధులు సమకూర్చుకుని రామగుండం గోదావరిఖని రోడ్డు వేయాలని భావించి అది పూర్తి చేశాం. రోడ్ల వెడల్పు అభివద్ధి పనులు చేపట్టాం. కార్పొరేషన్‌లో 80 శాతం రోడ్లు పూర్తి చేశాం. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు మేధోమదనం చేసి అద్భుతంగా ధోని లాంటి డ్రైనేజీని సిస్టంను నిర్మించాం. దీంతో ఏ కాలువలో కూడా మురుగు పేరుకుపోదు. నీళ్లు ఆగవు దీంతో దోమలకు ఆవాసలు ఏర్పడవు. ఇలా డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. నేను చేసిన అభివద్ధే నా గెలుపు అవకాశాలు.

నవతెలంగాణ : ఓటర్లకు మీరు ఇచ్చే సందేశం

సోమారపు: ప్రలోభాలు, కులం, మతం, బంధుప్రీతి లేకుండా ఓటు వేయాలి. కలిసి పనిచేసే, కష్టపడి చేసే, నీతిపరుడైన నాయకుడిని ఎన్నుకోవాలి. ఒక్కసారి ఓటు వేస్తే దాని ఫలితం ఐదేళ్ల వరకు ఉంటుంది. యువ ఓటర్లు తప్పకుండా ఓటు వేయాలి. చుట్టుపక్కల వారితో వేయించాలి. యువ ఓటర్లదే భవిష్యత్ కాబట్టి మద్యం, డబ్బులాంటి ప్రలోభాలకు లొంగకూడదు. సరైన నాయకుడు వస్తేనే వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడతాము. పోటీ పరీక్షలో నాణ్యమైన కోచింగ్ ఇచ్చి వారు ఉద్యోగాలు సాధించేలా వారిని తీర్చి దిద్దుతాం.

పూసాలలోఉచిత వైద్యశిబిరం

సుల్తానాబాద్-నవతెలంగాణ



సుల్తానాబాద్ పరిధిలోని పూసాలలో శుక్రవారం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో బీపీ,షుగర్ పరీక్షలు చేసి సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈక్యాంపులో డాక్టర్.అనుదీప్, డాక్టర్. శ్రీజ, సూపర్ వైజర్లు వెంకట రెడ్డి,ఏఎన్ఎం శారదలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

మూడో వార్డు ప్రచారంలో దాసరి పుష్పలత

సుల్తానాబాద్-నవతెలంగాణ



ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి సతీమణి

గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి అభివృద్ధి ప్రధాతగా నిలిచిన దాసరి మనోహర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని దాసరి మనోహర్ రెడ్డి సతీమణి పుష్పలత తెలిపారు.సుల్తానాబాద్ పట్టణం లోని మూడోవార్డులో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ అభివృద్ధి వైపు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేశామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో మరింత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, కౌన్సిలర్లు పసిడ్ల మమత సంపత్,అనుమాల అరుణ బాపురావు, జ్ఞానేశ్వరి గుణపతి, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు పల్లా అపర్ణలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాతకు పట్టం కట్టాలి

నవతెలంగాణ-మంథని:



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి ప్రధాతకు పటం కట్టాలని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయవద్దని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా మరోసారి బీఆర్ఎ స్‌కు ఓటేసి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, మంథని ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను గెలిపించుకోవాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్మిడి భూమి రెడ్డి కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలియని మంథని ప్రాంతానికి, కేవలం నాలుగేళ్లలో అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు పుట్ట మధూకర్ అని అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పరిష బక్కయ్య, నాయకులు కొలిపాక సత్తయ్య, గట్టు శివశంకర్, రోడ్డరాజమల్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లి మండలం అందు గులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వప్న సాగర్ (గ్రామ ఉప సర్పంచ్) దొమ్మటి స్వప్న (మాజీ సర్పంచ్), భూమ మాధవి(మాజీ వార్డుసభ్యురాలు), భూమ మొగిలి తలారీ అంజయ్య, యూత్ సభ్యులు గుర్రపు ప్రశాంత్, రవితేజ, ప్రభాస్, పుల్లపు గణేష్, అక్షయ్, విష్ణు, కాసులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనుగాల తిరుపతి రెడ్డి (మాజీ సర్పంచ్) యంసానీ మహేందర్ (మాజీ సర్పంచ్), సదాల లక్ష్మయ్య (మాజీ ఎంపిటీసి),అమిరిశెట్టి లక్ష్మయ్య (మాజీ ఉపసర్పంచ్), కూర మల్లారెడ్డి వేముల లింగయ్యలతో పాటు మహిళలు, యువకులు పెద్దఎత్తున పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సమాజంలో అబద్ధాలే రాజ్యమేలుతున్నాయి

కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని
సమాజంలో అబద్ధాలే రాజ్యమేలుతున్నాయని, మోసగాళ్లే నీతిమంతుల్లా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడ,మహాలక్ష్మీ దేవాలయం ఏరియా,వడ్ల వాడ,ఉస్మాన్ పుర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లకు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రధాన కూడలిలో ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలను అమాయకులని భావించిన కాంగ్రెస్ వాళ్లు మళ్లీ మళ్లీ మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు మళ్లీ నాలుగేండ్ల తర్వాత మన వాడల్లో ఓట్లకోసం అడుగు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంథనిని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందన్నారు. ఈనెల 7న మంథనిలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

యువజన కాంగ్రెస్‌ఉపాధ్యక్షుడిగా

మెతుకు అవినాష్



నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
రామగుండం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మెతుకు అవినాష్‌ని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.ఈ సందర్భంగా మెతుకు అవినాష్ మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు.

తొలిరోజు ఒక నామినేషన్ స్వీకరణ

పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్.మధుమోహన్

నవ తెలంగాణ -పెద్దపల్లి
పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తొలిరోజు ఒక నామినేషన్ స్వీకరించామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి. హెచ్. మధుమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. 25- పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొదటి రోజు భారతీయ జనతా పార్టీ తరఫున నరేష్ కుమార్ కారపూరి నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

జిల్లాలో వానాకాలం సీజన్‌లో వరి ధాన్యం కోతలు మొదలై 25 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం పంట చేతికొచ్చి 25 రోజులు గడుస్తున్నా కొనే దిక్కులేక తక్కువ ధరకు ప్రయివేటుగా రైస్ మిల్లర్లకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు 200 నుంచి 250 రూపాయలు నష్టపోతున్నారని, ఎకరానికి 6వేల నుంచి 8వేలు నష్టపోతున్నారని అన్నారు. తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్‌మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వైపు వాతావరణ శాఖ పక్క రాష్ట్రానికి వర్ష సూచన చెబుతుందని వెంటనే అధికార యంత్రాంగం జిల్లాలో ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస సౌకర్యాలు గన్నీ సంచులు, సుతిలి, మంచినీటి సౌకర్యం, టెంట్లు వేయాలని అన్నారు. అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతినకుండా టార్పాలిన్లు ఇవ్వాలని సూచించారు. రైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాల పేరుతో 40 కిలోల ధాన్యం బస్తాకు 4కిలోల నుంచి 8 కిలోల వరకు గతంలో కోతపెట్టారని ఈసారి అలాంటి కొర్రీలు, కోతలు లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే సెంటర్లను గుర్తించి రైస్ మిల్లలతో అగ్రిమెంట్లు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగాన్ని ఐక్యం చేసి జిల్లాలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

తాను చేస్తే పూజలు.. సీఎం చేస్తే క్షుద్ర పూజలా

బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



నవతెలంగాణ - కరీంనగర్

ఓట్లు వేసేందుకు తెలంగాణ ప్రజలు డబ్బులకు అమ్ముడుపోతారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అనడం ఆయన అహంకారానికి నిదర్శనమని.. బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శుక్రవారం 37వ డివిజన్ మీ సేవ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ దుర్గామాల వేసుకొని పూజలు చేస్తే దేవతా పూజ.. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పీఠాధిపతుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ యాగాలు చేస్తే క్షుద్ర పూజలతో పోల్చి పీఠాధిపతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని, కులాలు మతాలపై మాట్లాడితే ప్రజలు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ఫ్యామిలీ సెంటిమెంటును రాజేసేందుక యత్నిస్తున్నారని అన్నారు. కార్యకర్తలను నమ్మించి మోసం చేయడంతో ఆయన వెంట ఉన్న కార్యకర్తలు ఇప్పుడు ఎన్నికల్లో లేరని అన్నారు. బీజేపీని వీడి యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బండి సంజయ్ రెచ్చగొట్టి లబ్ది పొందడం తప్ప కార్యకర్తలకు అండగా నిలిచింది లేదన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్‌కు డిపాజిట్ కూడా దక్కిందన్నారు. గ్రామాల్లో పచారం కోసం తిరిగితే ప్రజలు అభివృద్ధిపై నిలదీస్తారని బండి సంజయ్ స్టార్ క్యాంపెనర్ పేరుతో పారిపోతున్నారని ఎద్దేవ చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంగుల కమలాకర్ నాలుగో సారి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి, నగర యూత్ అధ్యక్షుడు కుల్దీప్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, నాయకులు గంగాధర చందు, ఆరె రవి, చంద్రశేఖర్, వంగ హరీష్, సత్తినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ పాల్గొన్నారు.

గొడిశాలలో కార్డాన్ సెర్చ్



నవతెలంగాణ - సైదాపూర్

మండలంలోని గొడిశాల గ్రామంలో హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్, సైదాపూర్, కేశవపట్నం ఎస్ఐలు జన్ను ఆరోగ్యం, లక్ష్మారెడ్డి పోలీస్ సిబ్బంది శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 10 మంది రౌడీ షీటర్ల ఇండ్లలో సోదాలు చేశారు. పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ప్రజలు శాంతియుతంగా ఎలక్షన్‌లో పాల్గొనాలని ఎస్ఐ జన్ను ఆరోగ్యం సూచించారు.

కరీంనగర్ ప్రజలే నా ధైర్యం.. బలం బలగం..

- ఆస్తులు కూడబెట్టేందుకే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల పోటీ
- 4వసారి ఆశీర్వదిస్తే నా పదవిని నగర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తుకోసం ఉపయోగిస్తా
- కరీంనగర్‌ను హైదరాబాద్ తర్వాత రెండో గొప్ప నగరంగా అభివృద్ధి చేస్తా
- మంత్రి గంగుల కమలాకర్





నవతెలంగాణ - కరీంనగర్

'కరీంనగర్ ప్రజలే నా ధైర్యం.. నా బలం.. బలగమని' కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని 14, 15, 16 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు. మరికొందరు వారి ఇంటి ముందు పువ్వులతో జీకే అని రాసి స్వాగతం పలికారు. తనను 3సార్లు ఆశీర్వదించిన నగర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు నగరం ఎలా ఉండేది.. ప్రత్యేక రాష్ట్రంలో ఎలా అభివృద్ధి చెందిందో ఆలోచన చేయాలన్నారు. ఆంధ్రా కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముసుగులో మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని, దేశానికి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్, బీజేపీ నాయకులన్నారు. కోట్ల రూపాయలకు రేట్లు మాట్లాడుకొని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నాయని ఆరోపించారు. 32 కేసులు ఉన్న వ్యక్తి కోట్ల రూపాయల వేలంలో టికెట్ వచ్చిందని సంకలు గుద్దుకుంటుండని ఎద్దేవా చేశారు. నిన్ననే భూకబ్జా కేసుతో బైడోవర్ అయిండు.. అలాంటి వ్యక్తికి ఓటు వేస్తే మీ భూములు ఉంటాయా అని ప్రశ్నించారు. మట్టి రోడ్లు లేకుండా.. లైట్లతో నగరాన్ని జిగేలుగా మార్చినా, మీ మధ్యలో ఉండి మీ వ్యక్తిగా పనిచేస్తున్న వ్యక్తిని తనను మళ్లీ ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత



అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఒకవైపు వెంకటేశ్వర స్వామీ దేవాలయం, మరో వైపు ఇస్కాన్ కృష్ణ మందిరంతో నగరం ఆద్యాత్మీకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతునే ఉందన్నారు. కరీంనగర్ నగరం అభివృద్ధి, ఆధ్యాత్మికం, ఆహ్లాదానికి నిలయంగా మారిందని చెప్పారు. కరీంనగర్ నగరం, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుంటే మళ్లీ రాష్ట్రంలో దొంగలు పడుతున్నారన్నారు. తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దన్నారు. ఢిల్లీ పార్టీలకు ఓటేస్తే తెలంగాణను ఆగం చేస్తారని తెలిపారు. పచ్చని తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రలో కలుపుతారని.. ప్రజలారా తస్మత్ జాగ్రత్త, విలువైన ఓటు విషయంలో తప్పు చేస్తే మన బిడ్డల భవిష్యత్తు అంధాకారం చేస్తారని తెలిపారు. మీ కండ్లముందు జరుగుతున్న అభివృద్ధిని చూడండి. ఆలోచన చేయలన్నారు. కొత్తగా వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కేవలం ఆస్తులు కూడబెట్టేందుకే ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నారని ఆరోపించారు. తనను 4వసారి ఆశీర్వదిస్తే.. నా పదవిని నగర అభివృద్ధి కోసం, భావి తరాల భవిష్యత్తు కోసం ఉపయోగిస్తానని అన్నారు. కరీంనగర్ నగరాన్ని హైదరాబాద్ తర్వాత రెండో గొప్ప నగరంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కేసిఆర్ లేని తెలంగాణను ఊహించుకోవద్దు.. తనను ఆశీర్వదించి... కేసీఆర్ చేతులు బలోపేతం చేయలన్నారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, 16 డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



నవతెలంగాణ - కరీంనగర్/హుజురాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేసినప్పుడు ఆర్వోలు ప్రతి డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో మొదటి రోజు కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో జరిగే నామినేషన్స్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..న ామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలన్నారు. నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, ఆన్‌లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో చెప్పాల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్‌తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన పలు విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీ అభిషేక్ మహంతి, మానకొండూర్, కరీంనగర్, హుజూరాబాద్, రిటర్నింగ్ అధికారులు లక్ష్మీకిరణ్, కె.మహేశ్వర్, ఎస్.రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొగిలిపాలెంలో పోలీసుల తనిఖీలు



నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో ఎల్ఎండీ పోలీసులు శుక్రవారం సాయంత్రం కమ్యునిటీ ప్రోగ్రాంను నిర్వహించారు. తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎల్ఎండీ, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్సైలు ప్రమోద్‌రెడ్డి, నర్సింహారావు, రాజేష్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని యాభై మంది పోలీసులు, అదనపు బలగాలు మొగిలిపాలంలో తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారులు మొగిలిపాలెం గ్రామాన్ని సమస్యాత్మక గ్రామంగా గుర్తించడంతో పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ... ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

నేటి తెలంగాణ ప్రజా గర్జన సభను విజయవంతం చేద్దాం

ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం



నవతెలంగాణ - కరీంనగర్

దేశంలో బీసీలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలను ఏకం చేయడమే లక్ష్యంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించే తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం కోరారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతు.. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశాన్ని పాలిస్తునాయన్నారు. గుజరాత్ ఇతర రాష్ట్రాల్లో 41వేల దళిత, గిరిజన, అణగారిన కులాలకు సంబంధించిన మహిళలను అక్రమంగా అమ్మివేసినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ కేంద్ర ప్రభుత్వము కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రజాగర్జన సభకు ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ, బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్, మహారాష్ట్ర ఎంపీ నవనీత్‌కౌర్, పలు ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలించారు. కార్యక్రమంలో సముద్రాల అజయ్, జీవీస్ ఆనంద్, గజ్జెల ఆనంద్‌రావు, లక్ష్మణ్, కలర్ సత్తన్న, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి కొప్పుల చిత్ర పటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-వెల్గటూర్

ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. 75వేల మెజారిటీతో కొప్పుల ఈశ్వర్ గెలిపిస్తే హుజరాబాద్ తరహాలో ధర్మపురి నియోజకవర్గం దళితులందరికీ ఒకేసారి దళితబంధు అందిస్తామని ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జూపక కుమార్, పీఎసీఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, కొప్పుల విద్యా సాగర్, బిడరి తిరుపతి,ముల్కళ్ల గంగారాం, బాలసాని రవి, అల్లం దేవమ్మ, కాల్వ శిరీష, కుశనపల్లి రాజమణి, క్యాతం రాజేశ్వరి, బత్తిని మమత పాల్గొన్నారు.

పెగడపల్లి: పెగడపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అడ్వైజర్ కమిటీ అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి, సర్పంచులు మెరుగు శ్రీనివాస్, బాబుస్వామి, బొమ్మెన స్వామి, ఆరెల్లి లక్ష్మీ రాజ్యం, దావుల దేవయ్య, రాజయ్య, ప్రదీప్, కరుణాకర్, సుధాకర్, శ్రీనివాస్, లచ్చయ్య పాల్గొన్నారు.

ఎండపల్లి: ఎండపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్, దళిత సంఘాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అలాగే రాజారాంపల్లిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద కార్యక్రమం చేపట్టారు.

గల్ఫ్ సేవా సమితి సభ్యుల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలం రాజలింగంపేట, అనుబంధ గ్రామమైన రత్నాలపల్లె గ్రామానికి చెందిన ఓల్లెం మంజుల అనారోగ్యంతో చికిత్స పొందుతూ గత కొద్ది రోజుల క్రితం మరణించాడు. ఆర్థికంగా వెను కబడిన కుటుంబం కావడంతో భర్త, ఇద్దరు చిన్న పిల్లల పోషణకు ఆర్థిక ఇబ్బంది తెలుసుకున్న రాజలింగంపేట, రత్నాల పల్లె గల్ఫ్ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ చారి, పాలకవర్గం వారిని అభినందించారు.

నామినేషన్ సమర్పించిన పిరమిడ్ పార్టీ అభ్యర్థి



నామినేషన్ అందజేస్తున్న పిరమిడ్ పార్టీ అభ్యర్థి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో పిర మిడ్ పార్టీ అభ్యర్థి, జగిత్యాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.సత్యనారాయణ మూర్తి తన నామినేషన్‌ను జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో సమర్పించారు.

రాజారాంపల్లిలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ -ఎండపల్లి

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం రాజారాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళిత బంధు పథకం ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ దళితులకు అందరికీ అందిస్తామని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం ధర్మపురి సభ వేదికగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈటలను కలిసిన మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు



వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

నవతెలంగాణ-మేడిపల్లి

మాజీ సర్పంచుల న్యాయమైన కోరికలను తీర్చే విధంగా బీజేపీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చాలని జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మచ్చ నారాయణ కోరారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ మాజీ పర్సన్, బిజెపి జాతీయ నాయకురాలు తుల ఉమా, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య, ఏరెడ్డి మల్లారెడ్డి, భూమయ్య యాదవ్, మల్లేశం గౌడ్, పుప్పాల రఘు, శంకర్, శ్రీనివాస్, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- మంథని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్.

నవతెలంగాణ-మంథని

సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కషి చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించరాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.

మహిళ సంఘాల వీవో మృతి

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలంలోని భూషణ్‌రావుపేట గ్రామానికి చెందిన వివో కూన శ్రీనివాస్(40) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. జిల్లా రైతు నాయకుడు గడ్డం లక్ష్మీ భూమారెడ్డి వీవో కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

అధికార పార్టీపై అధికారులు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - మెట్ పల్లి

కోరుట్ల సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని ప్రయివేట్ విద్యాసంస్థలను ఉదయం తెరిచి, మధ్యాహ్నం మూసివేయించడంపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో అందరూ సమానమేనని గుర్తు చేశారు. పాఠశాలల ముసివేతపై చర్యలు తీసుకోవాలని,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,నాయకులు దామెర శ్రీనివాస్, అబ్దుల్ కరీం,ఎండీ మాజీద్ పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ వేములవాడ అభ్యర్థిగా గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్

బీ-ఫారం అందజేసిన పార్టీ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-మేడిపల్లి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్‌కు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి గురువారం రాత్రి కరీంనగర్ లో బీ-ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ వలస వ్యవహారాల విశ్లేషకులు మందభీంరెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్ బాగు కోసం పనిచేయాలే...

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని: భవిష్యత్ బాగు కోసమే యువత పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 200 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పుట్ట మధు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ఈ క్రమంలో గొప్పగా ఆలోచన చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు, కార్యకర్తలు,ఉన్నారు.

6గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-మంథని: మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. మంథని మండలంలోని సిరిపురం, బెస్తపల్లి, దుబ్బపల్లి, గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల 6 గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.

ఎన్నికల వేళ అక్రమ మద్యానికి తావులేదు :ఎక్సైజ్ సీఐ గురవయ్య



ఎక్సైజ్ సీఐ గురువయ్య

నవతెలంగాణ-మంథని:

ఎన్నికలవేళ అక్రమ మద్యానికి తావు లేదని, అక్రమ మద్యం నిల్వలు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల వేళ ఎక్కడైనా అక్రమంగా మద్యం నిల్వలు కానీ, సరఫరా జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు సమాచారం అందించాలని కోరారు. మంథని డివిజన్‌లో అక్రమంగా నాటు సారా తయారీ, సరాఫరా, గంజాయిలపై సమాచారం ఉంటే జిల్లా ఎక్సైజ్ అధికారి మహిపాల్ రెడ్డి 8712658814,మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య 87126 58820, ఎస్సై సాయిరాం 81195 36636 సమాచారం అందించవలసిందిగా ఆయన కోరారు.

వైఎస్ షర్మిల నిర్ణయం హర్షణీయం

కోరుట్ల నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ అందే భవిత రాణి



నవతెలంగాణ -మెట్‌పల్లి

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తిసుకున్న నిర్ణయం తీసుకోవడం పట్ల కోరుట్ల నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ అందే భవిత రాణి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చిలకుండా షర్మిల తీసుకొన్న నిర్ణయంతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొండంతబలం వచ్చిందన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న డీపీఎం మల్లేశం

నవతెలంగాణ-మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను డీపీఎం మల్లేశం సిబ్బందితో కలిసి ప్రారంభించారు. దమ్మన్నపేట, దేశాయిపేట, మోత్కరావుపేట ,కాచారం, మన్నెగూడెం, పోరుమళ్ళ, వెంకట రావుపేట, ఒడీయాడు, కట్లకుంట, లింగంపేట, కమ్మరిపేట, గోవిందారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. సీసీలు రత్నాకర్, వివోఏలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పెద్దపల్లి

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ జమా మసీద్ వద్ద బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రామగుండంలో కోరుకంటి చందర్ చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, 50 డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి తదితరులున్నారు.

తొలిరోజు 2 నామినేషన్ల స్వీకరణ

రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ

నవతెలంగాణ-గోదావరిఖని:



నామినేషన్ దాఖలు చేస్తున్న తమ్మెర మన్మోహన్

రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తొలిరోజు 2 నామినేషన్లను స్వీకరించామని రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23- రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపన తమ్మెర మన్మోహన్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున పెరుమాండ్ల వేదభూషణ్, నామినేషన్ దాఖలు చేశారని రామగుండం రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ మహిళా మండల కార్యదర్శిగా మంథని సారమ్మ



ప్రచారం చేస్తున్న మంథని సారమ్మ

నవతెలంగాణ-ముత్తారం:

కాంగ్రెస్ మహిళా మండల కార్యదర్శిగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని సారమ్మను నియమిస్తూ పార్టీ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ నియమాకపు ఉత్తర్వులను అందజేశారు.అనంతరం గ్రామ ంలోని మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై మండ ల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ వివరిస్తూ, గ్యారంటీ కార్డులను అందజేశారు.మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును ఈ సారి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె వారిని కోరారు.

రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:



ఏర్పాటైన అసోసియేషన్ కమిటీ నాయకులు

రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు జరిగింది. శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో జరిగిన ముదిరాజ్ కులస్తుల సమావేశంలో నూత నంగా రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా పిల్లి శివయ్య ముదిరాజ్ ప్రధాన కార్యద ర్శిగా దబ్బెట శంకర్ ముదిరాజ్, కోశాధికారిగా గైక్వాడి రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా తూడి రాజయ్య ముదిరాజ్, బొజ్జ రాజనర్సు ముది రాజ్, కార్యదర్శి పిట్టల సురేష్ ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.

డిజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్‌పై నిషేదాజ్ఞల కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు నవంబర్ 1 నుంచి డిసెం బర్1 వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ రెమా రాజేశ్వరీ హెచ్చరించారు.

కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడుతాం

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడుతా మని, సీఎం కేసీఆర్‌తో సంక్షేమం, అభివృద్ధి రెండూ సాధ్యమని రామ గుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం అంతర్గాం మండలం టీటీ ఎస్ అంతర్గాం, విల్లేజ్ అంతర్గాంలో ఎమ్మెల్యే చందర్ ప్రజాఅంకిత యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుం డం నియోజకవ ర్గానికి ఏమీ చేయ ని వారు ఒక అవకాశం ఇవ్వాలని దొంగ మాటలు చెప్తూ ప్రజలను మోసం చేసేం దుకు వస్తు న్నారని, వారి మోసపూ రిత మాటలను నమ్మితే మన బతుకులు ఆగం కావడం గ్యారంటీ అన్నారు. మం చి చేసే ప్రభుత్వానికి, మంచి చేసే నాయకులకు మద్దతు గా నిలువాలని, కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో అంతర్గాం ఎంపీపీ దుర్గం విజయ, జడ్పీటీసీ అముల నారాయణ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు కర్ర వెంటకమ్మ నూకరాజు, తుంగపిండి సతీష్, ధరని రాజేష్, ధర్మాజీ కష్ణ, బాదరవేని స్వామి, గంగధరి దేమమ్మ రాములు, తదితరులు న్నారు.

తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

టీఎల్పీ రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్



మాట్లాడుతున్న టీఎల్పీ రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:

తప్పుడు ప్రచారాలతో ప్రజలను రామగుండం ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ అన్నారు. స్థానిక మేదరబస్తీలోని పార్టీ కార్యాలయంలో నాయకులు కన్నం భాను చందర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీ సింగరేణి కార్మికుల డబ్బు లతో సింగరేణి స్థలంలో నిర్మించిందని, కానీ సింగరేణి కార్మికుల పిల్లలకు ఐదు శాతం మాత్రమే సీట్లు లభిస్తున్నాయని, ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయమని అన్నారు. గోదావరిఖనికి సబ్ రిజిస్టర్ ఆఫీస్ తీసుకురాకుండానే తీసుకొచ్చానని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు.ఇలా ఎన్నో చేయని పనులను కూడా చేసినట్లుగా ప్రజలకు చెప్పుకుంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు ప్రచారం చేసే ఎమ్మెల్యేకు ఈ సారి ప్రజలు గిన బుద్ధి చెబుతారని అన్నారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



ప్రచారం నిర్వహిస్తున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రామగండు స్వతంత్ర్య అభ్యర్థి సోమారపు సత్యనరాయణ అన్నారు. రామగుండం అభివృద్ధికి ఆరాట పడుతున్న తనకు, అవినీతి, రౌడీయిజం కోసం ఆరాటపడు తున్న వ్యక్తులు జరుగుతున్న పోరాటంలో నియోజక వర్గ ప్రజలు తనకు సంపూర్ణ మద్ధతు తెలియజేసి గెలిపించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ 32, 43వ డివిజన్‌లలో ఆయన ప్రచారం నిర్వహించారు. తిరిగి తనను గెలిపించుకుంటే ఎల్బీనగర్, తిరుమల నగర్‌లో ఉన్నటువంటి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని, తిరిగి 24 గంటలు స్వచ్ఛమైన మంచినీరు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మాజీ మేయర్ జాలి రాజమణి తదితరులున్నారు.

అనారోగ్యంతో

ఇద్దరు మృతి

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాలగుండ్లపల్లి గ్రామానికి చెందిన సంకూర్తుల విష్ణు (18)అనే యువకుడు గత వారం రోజుల క్రితం పురుగుల మందు సేవించగా, అతన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆరోగ్యం మెరుగైన తర్వాత ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్న విష్ణుకు శుక్రవారం ఆరోగ్య సమస్య ఎదురుకాగా వెంటనే కరీంన గర్ ఆసుపత్రికి తరలిస్తున్న తరుణంలోని మార్గ మధ్యలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ముత్తారం మండలం ముత్తారం, దర్యాపూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనారోగ్యంతో మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన సంకె మహేష్ (36), దర్యాపూర్ గ్రామానికి చెందిన చల్ల ఆగయ్య (50)అనారోగ్యంతో మృతి చెందారు.

సోమారపు సత్యనారాయణకు మద్దతు

ప్రకటించిన ఈసంపేట గ్రామస్థులు



నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

అంతర్గాం మండలం ఈసంపేట గ్రామంలోని గ్రామ రైతులు, యువకులు మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు మద్దతు ప్రకటించారు. గురువారం రాత్రి బోడకుంట సుభాష్, కొండపాక శరత్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో తాను చేసిన అభివృద్ధిని చూసి, ఈ సారి మళ్లీ ఆశీర్వదిస్తే రామగుండం నియోజకవర్గంను సమగ్రంగా మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, మాడ నారాయణ రెడ్డి, ధరణి సంజీవ్, అగ్గు భూమేష్, సామల కుమార్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం



అద్దె భవనంలో జూలపల్లి గ్రంథాలయం

నవతెలంగాణ-జూలపల్లి

భావి తరాల విజ్ఞాన భాండాగారంగా పిలువబడే గ్రంథాలయం జూలపల్లి మండలంలో గతకొన్ని సంవత్సరాల నుంచి అద్దె భవనంలో కొనసాగు తుంది పాఠకులకు, పౌరులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలకు అతీగతీ లేకుండా పోయింది. గ్రంథాలయంకు సొంత స్థలం భవనం కోసం జూలపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో శిలాఫలకం వేశారు. ఆ చోట గ్రామపంచాయతీ భవన సముదాయంకు కేటా యించా లని కొంతమంది వ్యక్తులు కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో గ్రంథాలయ నిర్మాణం శిలాఫలకం దగ్గర అగిపో యింది. గ్రంథాలయ చైర్మన్ సొంత గ్రామంలో సొంత గ్రంథాలయం లేకపోవడం పలు విమర్శలకు తావు ఇస్తుంది. సొంత గ్రామంలో గ్రంథా లయం ఏర్పాటు చేయని గ్రంథాలయ చైర్మన్ తన పదవి మాత్రం రెండు సంవత్సరాలు కొనసాగేది. కాని నాయకుల అండదండలతో తన పదవీ కాలాన్ని మాత్రం పెంచుకున్నాడని మండల ప్రజలు మండిపడుతున్నారు. జూలపల్లి గ్రంథాలయం ఇరుకైన గదులు కనీసం పదిమందికైనా ఉండడానికి వీలు ఉండకుండా, విరిగిన కుర్చీలు, తుప్పు పట్టిన పాత పుస్తకాలతో కొనసాగుతుంది. ఇకనైనా గ్రంథాలయ చైర్మన్,ప్రభుత్వం స్పందించి నూతన గ్రంథాలయ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, పాఠకులు కోరుతున్నారు.

పదవిపై ఉన్న ప్రేమ గ్రంథాలయంపై లేదు

యువజన సంఘాల నాయకుడు అమర గాని ప్రదీప్



జూలపల్లి గ్రంథాలయం అసౌకర్యాలకు నిలవుగా, సొంత భవనం లేకుండా అద్దె భవనాల్లో కొనసాగుతుంది. గ్రంథాలయ చైర్మన్ సొంత గ్రామమైన జూలపల్లి మండలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయకపోవడం చాలా విడ్డూరం. తన నామి నేటెడ్ పదవి రెండు సంవత్సరాలు కొనసాగేది,కానీ తన పదవీని గత నాలుగు సంవత్సరాలుగా కాపాడుకుంటున్నాడు.తన పదవీ ఉన్న పట్టింపు గ్రంథాలయ ఏర్పాటుపై లేదని అన్నారు.

గొప్ప నగరం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్

భావితరానికి గొప్ప నగరాన్ని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని వైశ్య భవన్‌లో పట్టణ వ్యాపార వర్తక సంఘం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వృథా అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వ్యాపార వర్గాలు స్వేచ్ఛతో వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని అన్నారు. వ్యాపార వర్గాలకు అండగా నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలో చందాలు దండాలు లేవని, 144 బందులు, కర్ఫ్యూలు, లాఠీచార్జ్ లాంటి సమస్యలు లేవని అన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని, ఓటు వేస్తే మత ఘర్షణలు కొనసాగుతాయని ఆరోపించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్, చిట్టిమల్ల శ్రీనివాస్, గౌరిశెట్టి మునీందర్, కార్పొరేటర్లు వంగల శ్రీదేవిపవన్‌కుమార్, చిదుర సురేష్, గౌరిశెట్టి మునీందర్, దేవిశెట్టి రమేష్, వంగల రమేష్, వంగల శ్రీధర్, పెద్ది రమేష్‌బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - కొత్తపల్లి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

తెలంగాణలో కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో శాంతినగర్‌కు చెందిన 8వ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్‌సుజాతతో సహా బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన యువకులు పెద్ద ఎత్తున మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్నారు

మేయర్ సునీల్‌రావు



నవతెలంగాణ - కరీంనగర్

కాంగ్రెస్ నేతలు బుద్ధి లేకుండా, మతి భ్రమించి మాట్లాడుతున్నారని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శుక్రవారం నగరంలోని ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సహా రాష్ట్ర, జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ నాయకులంతా మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుకొని కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల వరకు కూడా కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులను సందర్శించే భాగ్యం ఈనాటికి కలిగిందని ఎద్దేవా చేశారు. అలాంటి వారు మేడిగడ్డ ప్రాజెక్టు విషయంలో రక రకాలుగా మాటలు మాట్లాడుతూ.. ప్రజలకు అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజ్ అని భ్రమపడుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను భ్రమపెడుతూ అబద్ధాలు, అవాస్తవాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వారికి కావల్సింది ప్రజల బాగోగులు కాదని సొరంగ మార్గాలు, కెనాల్స్, ప్రాజెక్టులు కూలిపోతే బాగుండు అనేది కాంగ్రెస్ నాయకుల ముఖ్య ఉద్దేశమని మండిపడ్డారు. ప్రజలందరికి అన్ని విషయాలు తెలుసు అని, మళ్లీ ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌లో ఎంఐఎంను మేయర్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తప్పుడు కూతలు కూస్తున్నారని అన్నారు. సమావేశంలో గందె మాధవిమహేష్, గంట కళ్యాణీ, గుగ్గిళ్ల జయశ్రీ, చాడగొండ బుచ్చిరెడ్డి, తోట రాములు, నేతికుంట యాదయ్య, జంగిలి సాగర్, దిండిగాల మహేష్, ఐలేందర్ యాదవ్, భూమగౌడ్, అర్ష కిరణ్మయి మల్లేషం, నక్క పద్మకృష్ణ, కొండపల్లి సరిత సతీష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండలంలోని మంగళపల్లి, సాంబయ్యపల్లె గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. వారికి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగళపల్లి ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్, పెద్దెల్లి రాజు, పెద్దెల్లి రాజ నరసయ్య, ఓన్నారం మల్లయ్య, గాండ్ల లచ్చన్న, పెద్దెల్లి నరసయ్య చేరారు.

బీఎస్పీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ - ఇల్లందకుంట

ఇల్లందకుంట మండల కేంద్రంలో బీఎస్పీ మండల కార్యాలయాన్ని ఆ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు పేదలు బాగుపడాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మేకల రవీందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి వాసాల రామస్వామి, నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కట్టుబడిన బీఆర్ఎస్ ప్రభుత్వం

బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస

నవతెలంగాణ - హుజురాబాద్



రైతు సంక్షేమానికి కట్టుబడిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలవాలని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. సొంత రాష్ట్రాన్ని సాధించుకున్న వ్యక్తి సీఎంగా కేసీఆర్ కొనసాగుతున్నారు కాబట్టే రైతే రాజు అని నమ్మి రైతులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషిచేస్తున్నారని అన్నారు. పంటలకు అవసరమైన సాగునీరు ఉచిత కరెంటు సరిపడా విత్తనాలు ఎరువులు పంటలకు పెట్టుబడి రైతుబంధు పంటలు పాడైతే రైతు బీమా ఇచ్చి ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను రైతాంగం మరవవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, నాయకులు తులసి లక్ష్మణమూర్తి, మోలుగురి ప్రభాకర్, బత్తుల సమ్మయ్య, కాసగోని కిరణ్ గౌడ్, పోచంపల్లి సదయ్య, వీరన్న, సమ్మయ్య శ్రీనివాస్, సదానందం గౌడ్, రవి, రాజు తదితరులున్నారు.

'ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ - శంకరపట్నం



ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని తాడికల్, ఇప్పలపల్లి, అంబాల్‌పూర్ గ్రామాలలో ఆయన పర్యటించారు. వరి పంటలు కోసి కుప్పలూర్చి కల్లాలలో పోసి రైతులు రోజుల తరబడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు తమ పంటలను దళారులకు అమ్మి రకరకాల కోతలతో నష్టపోతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫార్మ్-డీ వైద్యులను గుర్తించాలి

నవతెలంగాణ - కరీంనగర్


బండి సంజయ్‌కు వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ సభ్యులు

తెలంగాణ ఫార్మ్-డీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫార్మ్-డీ వైద్యులకి రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లో క్లినికల్ ఫార్మాసిస్ట్ / క్లినికల్ ఫార్మాకాలజిస్ట్‌గా ఉద్యోగ నియామక సమస్యల గురించి వివరించారు. 6 సంవత్సరాలు కష్టపడి చదివిన కూడా ఫార్మ్.డి వైద్యులను గుర్తించడం లేదన్నారు. ప్రత్యేక విధానాన్ని రూపొందించి ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో ఫార్మ్-డీ వైద్యుల సేవలను ఉపయోగించుకునేలా నియమకాలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్ రాష్ట్ర ఇన్‌చార్జిలు డాక్టర్ శీలం వెంకటేష్, డాక్టర్ ముక్కెర రవీందర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గంగిపెల్లి విద్యాసాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అభినయ్, సభ్యులు అజయ్, శివ పాల్గొన్నారు.

తడి, పొడి విధానంతో మిథేన్ వాయువును అరికట్టవచ్చు

నవతెలంగాణ - గన్నేరువరం

తడి, పొడి విధానంతో వరి సాగులో వచ్చే మిథేన్ విషవాయువును అరికట్టి అధిక దిగుబడిని పొందవచ్చని కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి కార్తీక్‌రావు అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ రైతు వేదికలో గోల్డ్ స్టాండెర్డ్ స్టేక్ వోల్డర్ల అవగాహన సదస్సును కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ సహాయంతో పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఏఈఓ శబానా అధ్యక్షతన జరిగిన రైతు సదస్సుకు కార్తీక్‌రావుతో పాటు కెవికె శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఈ పద్ధతితో తేగుళ్ల నివారణతో పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించి, అధిక దిగుబడిని పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో పద్మపాణి సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ కంపెనీ ప్రతినిధులు అరునిమ, చందు, క్లస్టర్ కోఆర్డినేటర్లు మధుకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ - తిమ్మాపూర్

టీపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డీసీసీ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని మాజీ సర్పంచులు శ్రీగిరి రంగారావు, సురేందర్ రావు, దొంత శ్రీనివాస్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాపూర్



మండలంలోని రేణికుంట, నుస్తులాపూర్ వద్ద కొనుగోలు కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ జయశంకర్, ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెర్ప్ సిబ్బంది సిసి సంపత్, రాజేందర్, రవీందర్ పాల్గొన్నారు.

నిఘా అవగాహనా వారోత్సవాలు



నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో శుక్రవారం నిఘా అవగాహన వారోత్సవాల్లో భాగంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులకు అధికారులు నిఘా వారోత్సవాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ యు.మహేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.